**కామెడీ కథ**

# 'మాడ్' ఫర్ ఈచ్ అదర్

**"ఏమండీ ఇవాళ వంట ఏం వండమంటారు?" అంది సుబ్బలక్ష్మి.**

**"నా తలకాయ" అన్నాడు టీవీలోంచి తలెత్తకుండానే వినాయకరావు.**

**టీవీలో క్రికెట్ చూస్తున్నప్పుడు ఎవరైనా పలకరిస్తే అగ్నిహోత్రావధాన్లు అయిపోతాడు.**

**టీవీ హోరులో నా తలకాయ వంకాయలా వినబడింది సుబ్బలక్ష్మికి. "వేపుడు చెయ్యనా, ఆవ పెట్టనా" అంది.**

వెంటనే పక్కింట్లోంచి నవ్వులు వినిపించాయి. భార్యభర్తలిద్దరూ పట్టించుకోలేదు.

ఇంతలో ఫోన్ మ్రోగింది. గబగబా పరుగెత్తింది సుబ్బలక్ష్మి. ఫోన్ ఎత్తగానే తియ్యటి స్వరం.

''ఏమండీ వినాయకరావుగారున్నారా...?'' అంది.

''ఇంతకీ మీరెవరు?'' అంది సుబ్బలక్ష్మి అనుమానంగా.

''ముందు ఆయనను పిలవండి. ఆ శుభవార్త వారికే ముందు చెప్పాలి'' అంది ఆ అమ్మాయి.

''ఆయన లేరు'' అంటూ సుబ్బలక్ష్మి కోపంగా ఫోన్ పెట్టేసింది.

మళ్లీ ఫోను మ్రోగింది. ''ఏమండోయ్...మీరు అనవసరంగా ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. వెంటనే మీవారిని పిలవండి'' అంది ఆ అజ్ఞాతవాణి.

సుబ్బలక్ష్మి టీవీ రూంలోకి వెళ్లింది. భర్త తదేకదీక్షతో క్రికెట్ చూస్తున్నాడు. 'ఈ టైంలో లేపలేం' అనుకుంటూ ముందుగదిలోకి వచ్చి మెయిన్‌స్విచ్ ఆపేసింది. టీవీ ఆగిపోవడంతో 'షిట్' అంటూ బయటికొచ్చాడు.

''ఏమండీ మీకు ఫోన్'' అంది. వినాయకరావు ఫోన్ ఎత్తాడు. ''సార్ కంగ్రాచ్యులేషన్స్. మీరు, మీ శ్రీమతి, మేం నిర్వహించిన మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ పోటీలో గెలుపొందారు'' అంది ఫోన్‌లో అమ్మాయి.

''మేడ్ ఫర్ ఈచ్ అదర్ కాంపిటీషనా'' అన్నాడు.

''కాదు. మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్. ఒకరి పిచ్చిలో ఒకరు, లేదా ఒకరంటే ఒకరికి పిచ్చి'' అందా అమ్మాయి వివరంగా.

''మాగురించి మీకెవరు చెప్పారు'' అన్నాడు వినాయకరావు అనుమానంగా.

''అదే మా పరిశోధన. మీరు టైం దొరికినప్పుడల్లా టీవీ చూస్తూ గడిపేస్తారు. అది మీ శ్రీమతికి ఇష్టం లేదు. అయినా మీకు అడ్డుచెప్పదు. కారణం మీరంటే పిచ్చి ప్రేమ. అలాగే వారానికోసారి ఆవిడ జుట్టుకి రకరకాల పదార్థాలు రాసి తలస్నానం చేస్తుంది. అది మీకు ఎలర్జీ. అయినా మీరు భరిస్తున్నారు. అలాగే వంటికి నూనె రాసుకునిగానీ మీరు స్నానం చెయ్యరు. ఆమె పాపం, తనకు ఇష్టం లేకపోయినా తట్టుకుంటోంది. ఇదంతా పిచ్చిప్రేమ లక్షణాలు. అలాగే రకరకాల వంటలు చేసి మీమీద ప్రయోగిస్తోంది హోమ్‌సైన్స్ చదివిన మీ శ్రీమతి. మీకు వాంతులొచ్చినా, కడుపులో వికారం కలిగినా ఆనందంగా మీరు భుజించడం లేదా?'' వినాయకరావు మరి వినలేకపోయాడు.

''తల్లీ ఇంక ఆపు. అయితే నువ్వు చెప్పదల్చుకున్నదేమిటి?'' అన్నాడు.

''మీకు ఒక మహత్తరమైన సర్‌ప్రైజు గిఫ్ట్‌తోపాటూ, స్థానిక ఎస్టాబ్లిష్‌మెంట్ హోటల్‌లో మేం ఇచ్చే విందుభోజనం. మీ పిల్లల్ని తీసుకుని వచ్చెయ్యండి రేపు సాయంత్రం'' అంటూ ఆ అమ్మాయి ఫోన్ పెట్టేసింది. వినాయకరావు ఆ మాటలకు ఎగిరి గంతేసాడు. ''భార్య చేతి వంటతో నాలుక చచ్చిపోయింది. పోనీలే. మంచి ఫుడ్‌తోపాటూ ఏదో బహుమతి ఇస్తారట'' అనుకుంటూ భార్య చెవిలో. ఆ విషయం చెప్పాడు. సుబ్బలక్ష్మి వెంటనే బయటుకు పరిగెత్తింది అపార్ట్‌మెంట్‌లో అందరికీ చాటింపు వేయడానికి.

★ ★ ★

మధ్యాహ్నం అపార్ట్‌మెంట్‌లో అందరూ బిలబిలమంటూ వినాయకరావు ఇంట్లోకి వచ్చేశారు. ''కంగ్రాచ్యులేషన్స్. పార్టీ ఏదీ'' అంటూ ప్రాణం తీశారు. గబగబా బయటకు పరుగెత్తి కేజీ స్వీట్లు తెచ్చి అందరికీ పంచాడు.

''ఇది ప్రిలిమినరీ మాత్రమే. మీరు బహుమతి తీసుకొచ్చిన తర్వాత డిన్నర్ ఇవ్వాలి'' అన్నారంతా.

దానికీ ఒప్పుకున్నారు ప్రైజ్ వస్తోందన్న ఆనందంతో. ఈ నేపథ్యంలో ఆ అపార్ట్‌మెంట్‌లో అనసూయ, పాపారావ్ దంపతులు గొడవపడ్డారు.

''చూసారా. నేనంటే మీకు పిచ్చిప్రేమ లేదు. వారానికోసారి వాయిదాల పద్ధతిలో చీర కొంటే గొడవ చేస్తారు. లేకపోతే ఆ ప్రైజ్ మనకే వచ్చేది'' అంది అనసూయ.

''నువ్వు మాత్రం, నేను సరదాగా తెల్లారేవరకూ పేకాట ఆడి ఉదయం వస్తే ఇల్లుపీకి పందిరి వేస్తావ్. నేనంటే పిచ్చిప్రేమ ఉంటే ఇలా జరుగుతుందా'' అన్నాడు ఆవేశంగా.

ఇలా చెదురుమదురుగా చిన్నచిన్న కలహాలు మొదలయ్యాయి.

★ ★ ★

తరువాతిరోజు సుబ్బలక్ష్మి బ్యూటీపార్లర్‌కు వెళ్ళి మేకప్ చేయించుకువచ్చింది. మధ్యాహ్నం వాళ్ళు లైట్‌గా తిన్నారు, రాత్రి డిన్నర్ హెవీగా ఉంటుందని.


సాయంత్రం కాగానే తన పెళ్లినాటి పట్టుచీరతో సుబ్బలక్ష్మి తయారయింది. వినాయకరావు బీరువాలోంచి తన పెళ్లిసూటు తీశాడు. కాలగతిలో చిరుబొజ్జ రావడంతో సూటు సరిపోలేదు. భార్య సహకారంతో అడ్జస్టు అయిపోయాడు.

అపార్ట్‌మెంట్‌లో మిత్రబృందం వీడ్కోలు చెబుతుండగా కుటుంబం అంతా కదిలారు. సూటు, బూటుతో స్కూటర్‌తో వెళితే బాగోదని టాక్సీ మాట్లాడుకుని హోటల్‌కి బయలుదేరారు. వినాయకరావు దంపతులకు ఏదో ఉద్విగ్నంగా ఉంది. హోటల్ గేటు దగ్గర ఒకమ్మాయి నిలబడి ఉంది బొకేతో. కారులోంచి దిగగానే నమస్కారం పెట్టి లోపలకు తీసుకెళ్లింది. కోటు హుందాగా సర్దుకుని, టైట్‌గా ఉన్న ప్యాంట్ ఇబ్బంది పెడుతున్నా భరించి వినాయకరావు తన కుటుంబంతో ఆనందంగా లోపలకు ప్రవేశించాడు. సినిమా సెట్టింగ్‌లా ఉన్న ఆ హోటల్‌లోని గదులు చూసి పరవశించిపోయాడు. ''మేడమ్ మేం ఏదైనా డబ్బులు కట్టాలా'' అన్నాడు వినయంగా.

''నో ఎంట్రీ ఫీజ్'' అంది ఆ అమ్మాయి క్లుప్తంగా.

ఒక విశాలమైన హాలులో వారిని కూర్చోబెట్టింది.

ఆ గదిలో తమలాగే వందకు పైగా జంటలు. సుబ్బారావుకి అర్థం కాలేదు. తమనొక్కరినే పిలిచా



రనుకున్నాడు. వీరంతా పిచ్చి ప్రేమ జంటలేనా?! ఎదురుగా ఉన్న దంపతులను చూసాడు. భర్త సీసాలో ఎర్రగా ఉన్న ద్రవాన్ని నిముషానికోసారి చప్పరిస్తున్నాడు. అతడు తాగి భార్యకు అందిస్తున్నాడు. ఆ ఇద్దరూ మత్తుగా ఊగుతున్నారు. ''మైగాడ్ ఇద్దరికీ పిచ్చిప్రేమ ముదిరిపోయింది. కలిసే మందు కొడుతున్నారు'' అనుకున్నాడు.

ఇంకో జంటలో భార్య అంటోంది. ''ఒరేయ్ ఇక్కడికి పిలిచి మనకు భలే బోర్ కొట్టిస్తున్నారు'' అంది.

''ఔనురా. హాయిగా ఏ సినిమాకో పోవాల్సింది'' అన్నాడు భర్త.

''అమ్మో ఇది ఇంకోరకం పిచ్చి'' అనుకుని వినాయకరావు తలపట్టుకున్నాడు.

ఇంతలో ఆ హాల్‌లో టీవీ ఆన్ చేసారు. వీడియోలో కొన్ని విదేశాలు చూపించారు. విహార కేంద్రాలు, బీచ్‌లు, రెస్టారెంట్లు, ఇలా అక్కడొక స్వర్గం సీను కనిపించింది వినాయకరావుకు. అలా అరగంటసేపు టీవీ చూపించిన తర్వాత ఒక సూటేసుకున్న కుర్రాడు మైకు అందుకున్నాడు.

''మిత్రులారా. మీరు ఇప్పుడు చూసిన విహార ప్రదేశాలు మీకు ఉచితంగా చూపిస్తాం. రవాణా ఖర్చులు మావే. అలాగే మీ ప్రయాణంలో ఉచిత భోజన పథకం. ఇక తిరిగి ఇంటికి వెళ్లేముందు విలువైన బహుమతులు...'' అంటూ ఉపన్యాసం దంచాడు. ఆ తర్వాత టై కట్టుకున్న ఇంకో కుర్రాడు వారి టేబుల్ దగ్గరి కొచ్చి ''మీరు ఆయన చెప్పింది విన్నారుగా. ఒక లక్ష రూపాయలు కట్టండి...విదేశాల్లో విహారం. మీదగ్గర లేకపోతే లోన్ వచ్చే ఏర్పాటుచేస్తాం'' అన్నాడు.

వినాయకరావు ''నేను కట్టలేను బాబూ...నన్నొదిలెయ్'' అన్నాడు. ఇంతలో ఒక అమ్మాయి వినాయకరావు పిల్లలిద్దరినీ దూరంగా తీసుకెళ్ళి చాక్లెట్లిచ్చి ''మీరు బాగా గట్టిగా ఏడవండి డబ్బులు కట్టమని. మిమ్మల్ని కాశ్మీర్ తీసుకెళ్లి, మంచుకొండల్లో స్కేటింగ్ చేయిస్తాం'' అంటూ పిల్లలకు బ్రెయిన్‌వాష్ చేసింది. అంతే పిల్లలిద్దరూ ''డబ్బు కట్టండి డాడీ'' అంటూ ఆరున్నొకటో రాగం మొదలెట్టారు. వారిని సముదాయించేసరికి తల ప్రాణం తోకకొచ్చింది. గంటలు గడుస్తున్నా భోజనం పెట్టరు...గిఫ్టు ఇవ్వరు...ఇక లాభం లేదనుకుని లేచి వెళదామనుకునేసరికి ''దయచేసి లక్షలో సున్న కొట్టేసి 10,000 కట్టండి. ఇండియా అంతా తిప్పుతాం...'' అన్నాడు మళ్లీ ఆ టై కుర్రాడు. ఇంకో మెట్టుదిగి ''ఇంకో సున్నా కొట్టేసి వెయ్యి రూపాయలు కట్టండి. ఆంధ్రప్రదేశ్ అంతా చూపిస్తాం'' అన్నాడు.

దానికి వినాయకరావు ససేమిరా అన్నాడు. ఆ అబ్బాయికి కళ్ళనీళ్ళ పర్యంతం అయింది. ''వెయ్యిలో సున్న కొట్టేసి వంద రూపాయలైనా కట్టండి. మీకు వైజాగ్ నగరం చూపిస్తాం'' అన్నాడు.

వినాయకరావుకు వారి పథకం పూర్తిగా అర్థమైంది. 'మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్' పేరుతో దంపతులతో విహారాలు చేయించి, డబ్బులు దండుకుందామనే వారి 'దూరా'లోచనకు బలికావడం ఇష్టం లేక, భార్య చెవిలో ఏదో చెప్పాడు. అంతే రెప్పపాటులో ఆమె పిల్లలిద్దరినీ తీసుకుని పరుగుల రాణి పి.టి.ఉషలా అక్కడ్నించి వేగంగా పరుగెత్తింది. తన చిన్నప్పుడు చేసిన రన్నింగ్ ప్రాక్టీస్ గుర్తుచేసుకుంటూ సుబ్బలక్ష్మిని అనుసరించాడు. అయితే

**డా.ఎమ్.సుగుణరావు**

**కె.ఆర్.యాదవ్**

చదువు:బి.యస్సీ, వయసు:24సం.లు, హాబీలు:పుస్తకపఠనం, అడ్రస్:కె.ఆర్.యాదవ్, కేరాఫ్ ఎల్‌వికె కిరాణాస్టోర్స్, ఇం.నెం:2-50, సిద్దాపూర్ (కె), ఖండగాం, అంబం-503235

**డి.చిన్నపుల్లారెడ్డి**

హాబీలు:కలం స్నేహం, అడ్రస్:డి.చిన్నపుల్లా రెడ్డి, ఇం.నెం:15-29(2), సాయిబాబాపేట, నందికొట్కూర్-518401

**డి.లక్ష్మణ్‌రావు**

చదువు:ఇంటర్, హాబీలు:కార్టూన్స్ గీయడం, అడ్రస్:డి.లక్ష్మణ్‌రావు, బాలాజీ కాఫీ డిపో, కోడుమూరు-518404

**పి.గంగాధర్**

చదువు:ఇంటర్, వయసు:20సం.లు, హాబీలు:కవిత్వం రాయడం, అడ్రస్:పి.గంగాధర్, చేంగల్, బీమ్‌గల్-503307

**ఎం.శ్రీనివాస్**

హాబీలు:క్రికెట్, అడ్రస్:ఎం.శ్రీనివాస్, ఆర్‌పి2, ఇండియన్ నావీ, ఐఎన్‌ఎస్ సింధుధ్వజ్, కేరాఫ్ ఎఫ్.ఎం.ఓ, విశాఖపట్నం-530014

**కె.రవికుమార్**

చదువు:గ్రాడ్యుయేషన్, వయసు:26సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:కె.రవికుమార్, బాలాజీ సూపర్‌బజార్, పలమనేరు-517408

**కె.గరటయ్య**

# హలో ఫ్రెండ్

చదువు:బి.టెక్, హాబీలు:టీచింగ్, అడ్రస్:కె.గరటయ్య, ఇం.నెం:1-1-360, ప్రశాంత్ నగర్, ఆర్ఇసి పోస్ట్, కాజీపేట్-506004

**ఎం.ఎస్.నివాస్**

చదువు:బి.టెక్, వయసు:22సం.లు, హాబీలు:సంగీతం, అడ్రస్:ఎం.ఎస్.నివాస్, కేరాఫ్ బి.జె.వరప్రసాద్, ఇం.నెం:2-10-683, టీచర్స్‌కాలనీ, సుబేదారి

**ఎస్.నాగేశ్వరరావు**

చదువు:ఐటిఐ, వయసు:19సం.లు, హాబీలు:క్యారమ్స్, అడ్రస్:ఎస్.నాగేశ్వరరావు, కేరాఫ్ సిరెక్స్ ఫార్మా, గుండ్లమాచనూర్, మెదక్

**వి.ఫణీంద్ర**

చదువు:బి.యస్సీ, వయసు:19సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:వి.ఫణీంద్ర, సన్నాఫ్ సుధాకర్‌రావు, ఫ్లాట్ నెం:102, ఇం.నెం:5-3-78/ఎ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072

**కె.కమల్‌నాథ్**


చదువు:ఇంటర్, వయసు:19సం.లు, హాబీలు:సంగీతం, అడ్రస్:కె.కమల్‌నాథ్, కేరాఫ్ కె.ఎస్.జిరాక్స్ సెంటర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072

**ఎస్.కె.సాబీర్**

చదువు:ఇంటర్, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎస్.కె సాబీర్, కేరాఫ్ ఎటుజెడ్ రీకండిషన్ షాప్, షాప్ నెంబర్-108, కోర్ట్‌కాంప్లెక్స్ రోడ్, కరీంనగర్ రోడ్, హుజురాబాద్- 505468

---

వారిని గేటు దగ్గర ఒకమ్మాయి ఆపేసింది. వినాయకరావు పరిశీలనగా ఆమె వంక చూశాడు. ఆమె తమను పుష్పగుచ్ఛంతో లోపలకు ఆహ్వానించిన అమ్మాయి. ''సార్, వంద మాత్రమే'' అంది.



''ఓహో. వందేమాతరమా...నాకు రాదు'' అన్నాడు ఆమె మాటలు సరిగా వినబడక. ''లేదు మాష్టారూ మీరు మాకు చెల్లించాల్సిన ఫీజు'' అంది.

''నో ఎంట్రీఫీజు అన్నారుగా'' అన్నాడు అనుమానంగా.

''నిజమే. కానీ ఎగ్జిట్ ఫీజు వుందిగా..'' అంది మళ్లీ క్లుప్తంగా.

బ్రతుకుజీవుడా అనుకుంటూ వంద చెల్లించి కుటుంబ సమేతంగా ఆ హోటల్‌లోంచి బయట పడ్డాడు వినాయకరావు.

★ ★ ★

వినాయకరావు వినేశాడు. ఇప్పుడు ఇతడితో పాటూ అపార్ట్‌మెంట్ అంతా పార్టీ అని పీకుతారు కాబోలు..'' అనుకుంటూ ''ఎవరికీ చెప్పకు'' అంటూ భార్యకు సైగ చేశాడు.

తలుపు తీసిన పాపారావుని ''కంగ్రాచ్యులేషన్స్. మీరు పోటీలో నెగ్గినందుకు..అయితే నేను చెప్పేది వినండి'' అన్నాడు వినాయకరావు.

## ఆఫర్లే ఆఫర్లు

**'యువకుడు' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చిన భూమిక మొదటి సినిమాలో సక్సెస్ కాలేకపోయినా, నడుము ఒంపులను చూపించి యువకులను గిలిగింతలు పెట్టిన 'ఖుషీ'తో సక్సెస్ అయింది. ఇటీవల విడుదలై తెలుగు సినీ రికార్డులను తిరగరాసిన 'ఒక్కడు' సినిమాలో హీరోయిన్‌గా నటించి పెద్ద హీరోయిన్‌ల సరసన చేరింది. ప్రస్తుతం ప్రొడ్యూసర్లు భూమిక కాల్షీట్ల కోసం తిరుగుతున్నారుట.**

వారం రోజుల తర్వాత వినాయకరావ్ ఎదురు ఫ్లాట్‌లోని పాపారావు ఇంట్లో ఫోన్ మ్రోగింది. ఫోన్‌లోని సమాచారం విన్న పాపారావు ఆనందంగా గావుకేక పెట్టాడు.

''అనసూయా...మనల్ని కూడా ఆ హోటల్ వాళ్ళు పిలిచారు. ఏదో సర్‌ప్రైజ్ గిఫ్ట్ అట...'' అన్నాడు. అతడి కేకలు విన్న వినాయకరావుకి సంగతి అర్థమయింది.

తనలా వారు మోసపోకూడదని జరిగిన విషయం చెబుదామని వారి ఇంటి తలుపు తట్టాడు. కిటికీలోంచి పాపారావు చూసి ''మైగాడ్

''అబ్బే అలాంటిదేమీలేదు. నిజం...సరదాగా మా ఆవిడతో జోక్ చేశా'' అన్నాడు పాపారావు భళ్ళున తలుపేసుకుని.

''సరే మీ ఖర్మ. నో ఎంట్రీ ఫీజు. కానీ ఎగ్జిట్ ఫీజు వసూలుచేస్తారు'' అంటూ వెళ్ళిపోయాడు వినాయకరావు.

''పాపం పిచ్చాడు..ఏదో గొణుక్కుంటున్నాడు'' అనుకున్నారు ఆ పిచ్చిప్రేమ దంపతులు వినాయకరావు మాటల్లోని పరమార్థం బోధపడక.

✤